స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టండి: జెసి

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- కార్వేటినగరం: ప్రజాసమస్యల పరిష్కారమే జగనన్నకు చెబుదాం కార్యక్రమం లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామితో కలసి ఎంపీపీ లత, సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జేసీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇచ్చిన సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం జగనన్నకు చెబుదాం తీసుకొచ్చిందన్నారు. గ్రామాల్లో కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల పరిధిలో పరిష్కారం కాని సమస్యలను మండల స్థాయి అధికారుల పరిష్కరించాలని, అలా లేని జఠిలమైన సమస్యలైతే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే సందన కార్యక్రమానికి తీసుకు రావాలన్నారు. గ్రామీణలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం శుక్రవారాల్లో రెండు రోజులు పాటు జిల్లాలో ఏదో ఒక మండలం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చిన్నపాటి సమస్యలను వ్యయప్రయాశాలకోర్చి జిల్లా కేంద్రాలకు కూడా రావడం మానుకోవాలని సూచించారు. పరిష్కారం కాని భూతగాదాలు ఉన్న వారు కోర్టును ఆశ్రయించాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల స్థాయిలో నిర్వహించే కార్యక్రమం ద్వారా జిల్లా అధికారులు పాల్గొనడంతో సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించే ఆస్కారం ఉంటుందన్నారు. స్పందన కార్యక్రమంలో అందే సమస్యలను 15రోజుల లోపే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామీణ, మండలస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్య రహిత మండలాలుగా చూడాలన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామాల్లో నుంచే రెవెన్యూ సమస్యలు గ్రీవెన్సుకు వస్తున్నాయని, అలా కాకుండా అర్జీదారులకు మండల స్థాయి నుంచే పరిష్కారం చేపేలా చూడాలని తెలిపారు. కుటుంబ వ్యవహారాలు వంటి సమస్యలు కోర్టులో పరిష్కరించుకోవాలని చెప్పారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అన్ని శాఖలకు సంబందించి 175 వినతులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులో రెవెన్యూకు సంబంధించి 120 వినతులు వచ్చాయి. డీఆర్డీఏ ద్వామా పీడీలు తులసి, గంగాభవాని, జిల్లా రిజిస్టర్ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకష్ణ, ఏపీఎంఐపీ పీడీ ఈ.రమణారెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రభాకర్, డీఈవో విజయేంద్రరావు, ఆర్డీవో సుజన, సమగ్రశిక్ష ఏపీసీ వెంకట రమణారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ రాజ్యలక్ష్మి, రబ్బానీ బాషా, చిన్నారెడ్డి, నరసింహులు, జిల్లా భూగర్భ జలాల అధికారి గోవర్ధన్రెడ్డి, డీటీసీ నిరంజన్రెడ్డి, డీపీవో లక్ష్మి, డీఎస్వి శంకరన్, డీఎం సివిల్ సప్లేస్ మోహన్ బాబు, ఎల్డీఎం హరీష్, జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో మోహన్ మురళి పాల్గొన్నారు.

జెసికి జనసేన వినతి

వెదురుకుప్పం: నియోజకవర్గం పరిధిలో ఉన్న కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలని బుధవారం జనసేన పార్టీ నాయకులు జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గ బాధ్యులు పొన్న యుగంధర్ మాట్లాడుతూ కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాకు కేవలం 30కిలోమీటర్లు సమీపంలో తుడా పరిధిలో ఉందని, ఈ మండలాన్ని తిరుపతి జిల్లాలో కలిపితే ప్రజలందరికీ సౌకర్యమని పేర్కొన్నారు. మండల అధ్యక్షులు శోభన్‌బాబు, రాజేష్, రాఘవ, నరేష్, విజయ్, సూర్య నరసింహులు, వెంకటేష్, భానుచంద్రారెడ్డి ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో ఏనుగు మృతి



మృతి చెందిన ఏనుగు

ప్రజాశక్తి -సదుం : మండల పరిధిలోని గంటా వారిపల్లి పరిసర ప్రాంతాలలోని పంట పొలాల్లో ఒంటరి ఏనుగు మతి చెందిన విషయం బుధవారం వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా వున్నాయి. మొరవ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గంటావారి పల్లి కి చెందిన ఎద్దుల గోవిందమ్మ వరి మడిలో మంగళవారం రాత్రి ఒక ఏనుగు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మన్‌ను ఢీకొని, విద్యుత్ షాక్‌తో మరణించి ఉంటుందని గ్రామస్తుల సమాచారం. సర్పంచి జగన్నాధం మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఒంటరి ఏనుగు పంట పొలాల్లో సంచరిస్తున్నట్లు రైతుల ద్వారా తనకు సమాచారం ఉందని తెలిపారు. బుధవారం ఏనుగు మృతిచెందిందన్న విషయం తెలియడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో ఏనుగు మృతదేహాన్ని చూసేందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న ఎఫ్ఎస్ఒ బాలసుబ్రమణ్యం, బీట్ ఆఫీసర్లు మహేష్, షాజహాన్, ట్రాకర్లు సిద్దయ్య, రమణ, చిన్నయ్య, శశికుమార్ ఏనుగు మృతదేహం స్థలం వద్దకు చేరుకుని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. తహశీల్దార్ చంద్రశేఖర్, ఎస్ఐ మారుతి ఆధ్వర్యంలో ఏనుగు మృతదేహనికి పోస్టుమార్టం నిర్వహించి, అనంతరం జేసీబీ సాయంతో పక్కనే ఉన్న పొలాల్లో పూడ్చి పెట్టారు.

ఏనుగులు దాడి, దిక్కు తోచని అన్నదాతలు

గత కొన్ని రోజులుగా సదుం మండల పరిధిలోని గంటా వారిపల్లి, జోగి వారిపల్లి, నాయనపాకాల, చెరుకువారిపల్లి, కుమ్మర పల్లి తదితర ప్రాంతాలలో ఏనుగులు బెడద ఎక్కువై పోయినట్లు స్థానిక రైతులు వాపోతున్నారు. ఏనుగులు రాత్రి వేళల్లో పంట పొలాలపై దాడి చేసి చెరకు, వరి, టమోటా తదితర కూరగాయల పంటలను ధ్వంసం చేస్తున్నాయని రైతులు తెలిపారు. ఈసందర్భంగా మొరవపల్లి సర్పంచ్ జగన్నాథం విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఏనుగులు రైతుల పంట పొలాలపై పడి, పంటలను తీవ్రంగా నష్ట పరుస్తున్నట్లు తెలిపారు. పలుమార్లు సంబంధిత అధికారులతో రైతులు మొరపెట్టుకొన్నా రైతులకు ఎలాంటి న్యాయం జరగలేదని వాపోయారు. ఇకనైనా ప్రభుత్వం ఈవిషయంలో రైతులకు మేలు జరిగే చర్యలు చేపట్టాలనికోరారు.

సంఘటనా స్థలంలో పారెస్టు అధికారులు

నాలుగేళ్లలలో 40 ఏళ్ల అభివృద్ధి

ప్రతి గ్రామానికి శ్మశాన వాటికల ఏర్పాటు : డిప్యూటీ సీఎం నారాయణస్వామి

సమవేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

ప్రజాశక్తి - కార్వేటినగరం : నాలుగు ఏళ్లలలో నలభై ఏండ్ల అభివద్ధి చేపట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొని డిప్యూటీ సీఎం మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం 40 సంవత్సరాలు అధికారంలో ఉంటూ ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి కుల, మత, ప్రాంతీయ విబేధాలు లేకుండా రాష్ట్రాన్ని అన్నివిధాల అభివద్ధి చేస్తుంటే ప్రతిపక్షం కోర్టుల ద్వారా స్టేలు వేసి అభివద్ధిని అడ్డుకుంటూ పైచాచికానందం పొందుతున్నారని విమర్శించారు. ప్రతి పేదవాడు ఆర్థికంగా అభివద్ధి చెందాలనే తపన జగనన్న పోరాటం చేస్తుంటే, జీర్ణించుకో లేని టీడీపీ నాయకులు ఆటంకాలు కల్పిస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామానికి స్మశాన వాటికలు ఏర్పాటు చేయడానికి రెవెన్యూ అధికారులు ముందుకు రావాలని ఆదేశించారు. అధికారులు రాజకీయ ఒత్తుళ్లకు లోనొవకుండా ప్రజలకు సత్వర న్యాయం చేయాలన్నారు. పేదవారి కోసమే సీఎం జగనన్న విద్యకు పెద్దపీఠ వేశారని గుర్తు చేశారు. రానున్న భూపంపిణీపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి రెండు విడతలుగా భూపంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు నియోజకవర్గంలో ఏదో మండలాన్ని ఆకస్మికంగా పర్యవేక్షించి సమస్యల పరిష్కారంపై ఆరా తీయాలని, సమస్యలపై నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల అభివద్ధికి కార్యదర్శులు మూల స్థంభాలని మంత్రి కొనియాడారు. ఎన్ని నిర్భందనలు చేసినా రెవెన్యూ శాఖలో ఏలాంటి మార్పులు లేవని, దీనిపై ప్రత్యేక దష్టి సారించాలని జేసీ శ్రీనివాసులును ఆదేశించారు. కార్వేటినగరం సర్పంచ్ ధనంజయవర్మ, ఎంపీపీ లత కోర్కెల మేరకు టీటీడీ వారి దష్టికి తీసుకెళ్లి స్కంధపుష్కరిణిలో నూతనంగా తెప్పలు ఏర్పాటుకు కషి చేస్తామనని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ లత, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, మండల కోఆప్షన్మెంబర్ పట్నం ప్రభాకరరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాధరెడ్డి, సర్పంచ్ ధనంజయవర్మ, జేసీఎస్ కన్వీనర్ పురంధర్, శేషాద్రి పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ రద్దు చేయాలి

విద్యార్థుల బంద్ విజయవంతం

బంద్ చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ రద్దు చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్, టిఎన్ఎస్ఎఫ్, బిఎస్‌యు విద్యార్థి సంఘాలు బుధవారం చేపట్టిన బంద్ విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్ ఆదేశాల మేరకు రాష్ట్ర బంద్‌కు తెలుగునాడు విద్యార్థి సమాఖ్య మద్దతుతోపాటు జనసేనకు అనుబంధ సంస్థ భగత్ సింగ్ స్టూడెంట్స్ యూనియన్ మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి, యువజన నాయకులు 32మంది ప్రాణత్యాగాలతో ఏర్పాటైన విశాఖఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న ఆత్మగౌరవ పోరాటం నవంబర్ 8 నాటికి 1000 రోజులు పూర్తి అయిన సందర్భంగా బంద్ చేపట్టినట్లు తెలిపారు. కరోనా కష్టకాలంలో లక్షల మందికి ఆక్సిజన్ అందజేసి ప్రాణాలు నిలబెట్టిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టాలన్న ఆలోచన దుర్మార్గమన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధిని కల్పిస్తున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ప్రభుతేజ, ఆదిత్య, జగన్, శ్యాంప్రసాద్, భగత్ సింగ్ స్టూడెంట్స్ యూనియన్ నాయకులు చైతన్య, తరుణ్, వినయ్, కుల్దీప్, ముని, దుర్గ పాల్గొన్నారు.

9న మాక్ పోలింగ్ : డిఆర్ఓ

రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఓ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాకు కేటాయించిన ఈవీఎంల మొదటి లెవెల్ చెకింగ్ పూర్తి కావచ్చిందని, ఈనెల 9న గురువారం నాడు మాక్ పోలింగ్ నిర్వహించబడుతుందని గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొనవచ్చునని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ అన్నారు. బుధవారం డిఆర్ఓ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్ ఓ సమావేశమయ్యారు. ఈసందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈ నెల 9న గురువారం మాక్ పోలింగ్ నిర్వహించబడుతుందని ఈవీఎంలు, వివి ప్యాడ్‌ల పనితీరును పరిశీలించుకోవచ్చు అని అన్నారు. కలెక్టరేట్‌లోని ఈవీఎం గోడౌన్‌లో ఈకార్యక్రమం నిర్వహించబడుతుందని అనుమతి ఉన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరు కావచ్చు అన్నారు. ఇందుకోసం ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను అనుసరించాల్సి ఉంటుందని తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు లేదా తీసివేతల విషయంలో వచ్చిన అభ్యర్థనలను క్షేత్రస్థాయిలో బిఎల్వోలు పరిశీలించి సంబంధిత క్లైయిములు పూర్తి చేయాలని అన్నారు. అభ్యర్థనలు వచ్చిన ఇంటికి వెళ్లకుండా ఎటువంటి చర్యలు తీసుకోవడం చేయకూడదని అలా చేస్తే చర్యలు తప్పవనన్నారు. పోలింగ్ స్టేషన్ వారీగా దరఖాస్తులను పంపడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల జాబితాలో మార్పులు లేదా చేర్పుల విషయంలో రెండు శాతం పైగా ఒక ప్రాంతంలో నమోదు అయితే ఈఆర్వోలు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని అన్నారు. ఓటర్ల జాబితా నుంచి తీసివేతలు మార్పులు చేర్పులకు సంబంధించి ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. టిడిపి తరఫున మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, సురేంద్ర కుమార్, సిపిఎం నుంచి వాడ గంగరాజు, బీఎస్పీ నుంచి సురేంద్రబాబులతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

సిపిఎం ప్రజారక్షణ భేరిని జయప్రదం చేయండి

వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిపిఎం జిల్లా నాయకులు

ప్రజాశక్తి- పలమనేరు

అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 15న విజయవాడ జరిగే ప్రజారక్షణ భేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ అందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను సిపిఎం నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఓబులరాజు, గిరిధర్ గుప్తా మాట్లాడుతూ... దేశంలో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు ప్రజలందరినీ కలవరపరుస్తున్నాయని అన్నారు. ఎవరో వచ్చి మనల్ని ఉద్ధరిస్తారని ఎదురు చూసే కన్నా మన బతుకులను రాష్ట్ర భవిష్యత్తును సక్రమంగా నడిపించడానికి ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి నాయకులు మనకు అర చేతిలో స్వర్గం చూపించారని ఎద్దేవా చేశారు. ప్రత్యేక హోదా, పోలవరం జాతీయ ప్రాజెక్టు, కడప ఉక్కు ఫ్యాక్టరీ, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, కేంద్ర విద్యాసంస్థల ఏర్పాటు, రైల్వేజోన్ వంటి హామీల్లో ఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదని గుర్తు చేశారు. లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ అసమానతలు లేని అభివద్ధి కోసం సిపిఎం ప్రజారక్షణ భేరి కార్యక్రమం ఈనెల 15న విజయవాడలో భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నదని, ప్రజాసంక్షేమం కోసం ప్రజాప్రణాళికను ప్రజలు ముందు ఉంచిందని తెలిపారు. జిల్లాలో కూడా పలమనేరులో టెక్స్టైల్ పార్కు ఏర్పాటు చేస్తామని చెప్పిన హామీని అమలు చేయాలని, పండ్ల రైతులు ఆదుకోవడానికి ఫల్ప్ ఫ్యాక్టరీలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని, నగరిలో పవర్ లూం కార్మికులకు కూలిరేట్లు పెంచి, 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. నాయకులు భువనేశ్వరి, ఈశ్వర్, సుబ్రహ్మణ్యం, ఆంజి, పాకాల సుబ్రహ్మణ్యం, లక్ష్మయ్య పాల్గొన్నారు.

స్వామిత్వా పనులను వేగవంతం చేయాలి : జెసి

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: క్షేత్రస్థాయిలో జరుగుతున్న మూడో విడత రీసర్వే పనులను వేగవంతం చేసి వారం లోపల విలేజ్ సర్వేయర్ లాగిన్ లో అప్లోడ్ చేయాలని, స్వామిత్వ పనులు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. గురువారం సాయంత్రం జిల్లా రెవెన్యూ అధికారి, ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, డిఐలు, సర్వే డీటీలతో జెసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ లోపల మూడో విడత రీసర్వే పనులు నిర్వహిస్తున్న 106 గ్రామాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో గ్రౌండ్ ట్రూతింగ్, విలేజ్ సర్వేయర్ లెవల్లో లాగిన్ పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా రెండు విడతలకు సంబంధించి ఇంకా పెండింగ్ పనులు ఏవైనా ఉంటే వాటిని వేగవంతం చేసి రెండు విడతల్లోనూ వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయకూడదని అన్నారు. జిల్లాకు సంబంధించి 126 గ్రామాలకు ఓఆర్ఐలు రావడం జరిగిందని స్వామిత్వా సర్వే పనులు వేగవంతం చేయాలన్నారు. డిపిఒ లక్ష్మీ, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ గౌస్ బాష పాల్గొన్నారు.

18 సంవత్సరాలు నిండిన

ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి: కమిషనర్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక పరిధిలో 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ఇందుకోసం క్షేత్రస్థాయిలో ప్రణాళిక ప్రకారం కొత్త ఓటర్ల నమోదు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఏఈఆర్వో, కమిషనర్ డాక్టర్ జె.అరుణ సూపర్వైజర్ అధికారులను ఆదేశించారు. నగరపాలక పరిధిలో ఓటు నమోదు అవగాహన కార్యక్రమాలు నిర్వహణపై బుధవారం నగరపాలక కార్యాలయంలో సూపర్వైజర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జనవరి ఒకటి, 2024కు 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే వారిని ఓటరుగా నమోదు చేయించాలన్నారు. ఇందుకోసం సూపర్వైజర్ అధికారులకు కేటాయించిన విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అక్కడికక్కడే అర్హులైన విద్యార్థుల చేత ఓటు హక్కు నమోదు దరఖాస్తులు చేయించాలన్నారు. విద్యాసంస్థల్లో రోజువారి కార్యక్రమాల నిర్వహణపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, సీఎంఎం గోపి ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

నగరపాల సంస్థ పరిధిలో జగనన్న హౌసింగ్ కాలనీల్లో జరుగుతున్న ఇళ్లనిర్మాణ పనులను వేగవంతం చేయాలని కమిషనర్ డాక్టర్ జె.అరుణ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం హౌసింగ్ పురోగతిపై సూపర్వైజర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నగరపాలక పరిధిలోని అన్ని లేఅవుట్లలో ప్రస్తుతం జరుగుతున్న పనులు మరింత వేగవంతం చేయించాలన్నారు. బీఎల్, ఆర్ఎల్, ఆర్సీ దశలో ఉన్న నిర్మాణాలను డిసెంబర్ నెలాఖరుకు పూర్తిచేయించేలా లబ్ధిదారులను సమన్వయం చేయాలన్నారు. రోజువారి నిర్మాణ పనులు జాప్యం లేకుండా చూడాలన్నారు. సీఎంఎం గోపి, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, సూపర్వైజర్ అధికారులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'నీటి దీపావళి'

నీటి దీపావళి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: అమృత్ 2.0పథకంలో భాగంగా చిత్తూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నీటి దీపావళి కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలకు మంచినీటి ఆవశ్యకత, నీటిశుద్ధి, సరఫరా అంశాలపై అవగాహన కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం, అమృత్ 2.0 మార్గదర్శకాల మేరకు కలవకుంట నగరపాలక నీటి శుద్ధి కేంద్రంలో నిర్వహించిన 'నీటి దీపావళి' కార్యక్రమంలో నగర పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లో నీటిశుద్ధి విధానంపై అవగాహన కల్పించారు. నీరు ఏఏ దశల్లో శుద్ధి చేయబడుతుంది, యంత్రాల వినియోగం తదితర అంశాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. నీటిని వధా చేయరాదని, భావితరాలకు అందించేలా వనరులను పొదుపుగా వినియోగించాలని, ఇదే అంశాన్ని ప్రజలకు తెలియ చెప్పాలన్నారు. ఈసందర్భంగా మహిళలు పూజలు నిర్వహించారు. నీటి నాణ్యతను ఎలా పరీక్షిస్తారో చేసి చూపించారు. ఈ సందర్భంగా మహిళలకు నీటి సీసాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఈఈ రమణ, సీఎంఎం గోపి, అమత్ 2.0 సిబ్బంది , డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటింటా ప్రచారం : ఎమ్మెల్యే

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరణి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్రానికి జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అంటూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం కార్యక్రమం గురువారం నుంచి నిర్వహిస్తున్నట్లు చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానిక వైసిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మరోమారు జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని కోరుతూ ఐదేళ్లపాటు రాష్ట్ర ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలను చిత్తూరు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వైసిపి నాయకులు, కార్యకర్తలు వెళ్లి ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. నగర మేయర్ అముద, నాయకులు జ్ఞాన జగదీష్, టౌన్ బ్యాంక్ చైర్మన్ రామ్ గణేష్, కోలాకిరణ్ పాల్గొన్నారు.

కాలువ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలోని 39వ వార్డు పరిధిలో మండీవీధిలో మురుగునీటి కాలువ నిర్మాణ పనులను మేయర్ ఎస్.అముద బుధవారం పరిశీలించారు. నిర్మాణ పనులను వేగంగా చేపట్టి పూర్తిచేయాలని ఈ సందర్భంగా మేయర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మురుగునీటి కాలువ లేకపోవడంతో కొన్నేళ్లుగా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చేసి వినతి మేరకు కాలువ నిర్మాణానికి గడపగడపకు మన ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు చెప్పారు. కాలువ నిర్మాణం ద్వారా స్థానికులు అనేక సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. ఈకార్యక్రమంలో వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

మురికి కాలువల నిర్మాణాలను పరిశీలిస్తున్న నగర మేయర్

9న జాతీయ న్యాయసేవా దినోత్సవం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ప్రతి సంవత్సరం నవంబర్ 9న జాతీయ న్యాయసేవా దినోత్సవం జరుపుకుంటున్నామని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా కోర్టు న్యాయ సేవాసదన్‌లో జాతీయ న్యాయసేవా దినోత్సవం కార్యక్రమం నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు గోడల మధ్య నిర్వహిస్తున్న న్యాయ సేవల విశిష్టతను, రాజ్యాంగ ఫలాలు ప్రజలందరికీ అందించాల్సిన బాధ్యత న్యాయ వ్యవస్థదని, న్యాయసేవలు అంటే ఏమిటి, న్యాయ సేవలు ఎలా పొందాలి వాటి గురించి సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో జాతీయ న్యాయసేవా అధికార సంస్థ, హైకోర్టు ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో 13 మండల న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ ప్రయత్నం ద్వారా ఏదైతే దేవాలయమో అలాంటి కేసులను సుప్రీంకోర్టు వారు ఇచ్చిన సూచనల మేరకు జాతీయ లోక్‌అదాలత్, ప్రత్యేక లోక్‌అదాలత్ ద్వారా కేసులు పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 350 మంది పేరా లీగల్ వాలంటరీ పనిచేస్తున్నారని తెలిపారు. జిల్లాలో మీడియేటర్ కేంద్రాలు ద్వారా 35 కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు.

బాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు...

డాక్టర్ మురళీ మోహన్

ప్రజాశక్తి- యాదమరి: టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని పూతలపట్టు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ మురళీ మోహన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని అతికారపల్లె గ్రామపంచాయతీ పరిధిలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని ఎంపీటీసీ ఎం.కుప్పస్వామి, టిడిపి యువనేత ఎంకే.విజయేంద్ర యాదవ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తల పైన అణచివేత అధికమైందని దీంతో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తిరుగుబాటు తీవ్రమవుతందని వైసిపి నేతలను హెచ్చరించారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని వైసీపీ నేతలు నీచరాజకీయాలకు పాల్పడుతూ టిడిపి నేతలను భయభ్రాంతులకు గురిచేయడం సిగ్గుచేటని దుయపట్టారు. ఎన్ని కుయుక్తులు పన్నినా టిడిపి విజయాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిశీలకులు బొమ్మన శ్రీధర్, జిల్లా కార్యదర్శి టి.హేమగిరి, మండల అధ్యక్షుడు మొరార్జీ యాదవ్, అమరనాథ నాయుడు, వెంకటేష్ రబీ, సుభాష్ నాయుడు, సర్పంచ్ హేమయ్య నాయుడు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలను పెంచండి

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకు సంబంధించిన పనులను జిల్లా ఉపాధి హామీ విజిలెన్స్ ఆఫీసర్ ఆనంద రెడ్డి తనిఖీ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉపాధి పని రోజులు పెంపు, కూలీల పెంపుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామస్థాయిలోని కూలీల మ్యాండేజ్ పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే రానున్న సంవత్సరంకు గాను నూతన పనుల నివేదక సమకూర్చే విధంగా వర్క్ ఆర్డర్ తీసుకునే ప్రక్రియలో భాగంగా పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రాజేంద్ర బాలాజీ, ఏపీవో బి.హరినాథ్, ఏఈ పరమశి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి గ్రానైట్ వితరణ

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని పాతగుంట పంచాయతీ, పాతగుంట గ్రామంలోని శ్రీకృష్ణ దేవాలయం నిర్మాణానికి గ్రానైట్ బండలను గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్‌చంద్ విరాళంగా అందించారు. బుధవారం ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దల సమక్షంలో గ్రానైట్స్‌ను అందజేశారు. అనంతరం కిషన్ చందన్‌ను శాలువతో సన్మానించారు. జిల్లా వాణిజ్య కార్యదర్శి వెంకట రమణారెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు గాలి బాబు నాయుడు, చాణిక్య ప్రతాప్, రాజశేఖర్‌వర్మ, చంద్రబాబురెడ్డి, మునికృష్ణారెడ్డి, చిట్టెమ్మ, ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.స్వరూప

ప్రజాశక్తి- కార్వేటినగరం: క్రమశిక్షణతో కూడిన విద్యతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించగలరని కార్వేటినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.స్వరూప పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులురెడ్డి అధ్యక్షతన ప్రెషర్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసినా ప్రభుత్వ జూనియర్ ప్రిన్సిపాల్ స్వరూప మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలని, తద్వార ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులు రెడ్డి మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధన కోసం అన్ని వనరులను వినియోగించుకోవాలని తెలిపారు. ఈసందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బందం, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ స్వరూపను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో ఆటపాటల కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, స్టూడెంట్ యూనియన్ కన్వీనర్ డాక్టర్ ధనంజయ రెడ్డి, అధ్యాపకులు హరిబాబు, సుబ్బారావు, కార్తీక్, బాబు, శివరామకష్ణ, భార్గవి, అధ్యాపకేతర సిబ్బంది జిఎస్.రవి తదితరులు పాల్గొన్నారు.

బహుజన సేన జిల్లా అధ్యక్షులుగా సతీష్

ప్రజాశక్తి - రామకుప్పం: బహుజన సేన చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా రామకుప్పం మండలానికి చెందిన సతీష్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు చందూ ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించి నందుకు చందూకు సతీష్ ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఓసి పేదల సంక్షేమం కోసం, హక్కుల కోసం, రాజ్యాధికార వాటా కోసం శాయశక్తుల కషి చేస్తానని అన్నారు. సతీష్ నియామకం పై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు పూర్తి చేయండి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను సకాలంలో నెరవేరేటట్లు చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆవిధంగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ అన్నారు. బుధవారం సాయంత్రం రాజధాని నుంచి వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు చిత్తూరు నుంచి పంచాయతీరాజ్ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, డిపిఒ లక్ష్మి, డ్వామా పిడి గంగాభవాని, ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, డిఎల్‌పిఒ ఆదిశేషారెడ్డి పాల్గొన్నారు. జిల్లాలో ప్రాధాన్యత భవనాలు నిర్మాణాలు 74శాతం నిర్ణీత కాలవ్యవధి లోపల మిగతా వాటిని పూర్తి చేసేందుకు అన్నివిధాల పనులు వేగంగా నిర్వహిస్తున్నామని, కాంట్రాక్టర్ల ద్వారా పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తిచేసి అందించడం జరుగుతుందని పిఆర్ఎస్ఈ వివరించారు. పంచాయతీ ద్వారా జరుగుతున్న స్వామిత్వా పనులను వేగవంతంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లాకు సంబంధించి 126 గ్రామాలకు ఓఆర్ఐ మ్యాపులు రావడం జరిగిందని ఇప్పటివరకు నాలుగు గ్రామాలకు సంబంధించి 13 నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, 9 గ్రామాలలో గ్రౌండ్ ట్రూతింగ్ నాలుగు గ్రామాల్లో వాలిడేషన్ పనులు వేగంగా జరుగుతున్నాయని, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ల నేతృత్వంలో జిల్లా సర్వేతోటి సమన్వయం చేసుకొని వేగంగా పనులు నిర్వహించుకుంటున్నామని మరోవారం లోపల 9 గ్రామాలకు సంబంధించి 13 నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ వివరించారు. ఉపాధి హామీ పనుల లక్ష్యం నెరవేరుతోందని కరువు మండలాలుగా ప్రకటించిన ప్రాంతాలలో అదనపు పని దినాలను కల్పించడం జరుగుతుందని వేతనాల విషయంలో లబ్ధిదారులకు ఎటువంటి నష్టం కలగకుండా పని కల్పించడం జరుగుతుందని డ్వామా పిడి గంగాభవాని వివరించారు.

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా బోధన : డీఈవో

ప్రజాశక్తి- కార్వేటినగరం: ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా బోధన కొనసాగాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్కే ఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈవో ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా విద్యాబోధనలు చేయాలని ఆదేశించారు. పదోతరగతి విద్యార్థుల ఫలితాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక దష్టి సారించి అత్యుత్తమ మార్కులతో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని సందర్శించి మెనూ ప్రకారం జగనన్న గోరుముద్ద అందుతున్నాయ లేదా అన్న విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకుని విద్యార్థులతో పాటు సహపంక్తి భోజనం చేశారు. అలాగే బాలబాలికల మరుగుదొడ్లను పరిశీలించి సంతప్తిని వ్యక్తం చేశారు. డీఈవో వెంట ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డీఈవో

వైసిపి తీరుపై మండిపడ్డ మాజీ మంత్రి

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని కైగల్ ప్రాజెక్టు, రామసముద్రం రహదారి పనులు చేపట్టకపోవడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టమవుతోందని వైసిపి ప్రజాప్రతినిధుల తీరుపై మాజీమంత్రి అమరనాథరెడ్డి మండిపడ్డారు. బుధవారం మండలంలోని టిడిపి నాయకులతో సమావేశమైన ఆయన ఈ సందర్భంగా రహదారుల పనుల నిర్లక్ష్యంపై స్పందించారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన కీలకమైన కైగల్ ప్రాజెక్టు, రామసముద్రం రహదారి పనులు చేపట్టకపోవడం, దానిపై తప్పుడు ప్రచారం చేయడం దారుణమన్నారు. తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఈరెండు పనులకు నిధులు కేటాయించి ప్రభుత్వం అనుమతి పొందామన్నారు. అయితే వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ పనులను ఆపి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. టిడిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రెండు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని కొత్రేపల్లి, గడ్డూరు, ఎం.కొత్తూరు, శనిపల్లి, రామసముద్రం, మునిపల్లి, కార్వేటి రామాపురం గ్రామాల్లో అమరనాథ్‌రెడ్డి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి బాబు షూరిటీ.. భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కిషోర్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, భువనచంద్ర గౌడు, శివకుమారి, కృష్ణమూర్తి, రెడ్డప్ప రెడ్డి, రాజగోపాల్, అజీజ్ బాషా, నీలయ్య పాల్గొన్నారు.

లింకేజీ రుణాలు ఇవ్వలేదంటూ మహిళల నిరసన

ప్రజాశక్తి - పాలసముద్రం: పాలసముద్రం మండలం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మూడునెలల క్రితం అనారోగ్య కారణాలతో మెడికల్ లీవ్ తీసుకున్నారు. మేనేజర్‌ను ఉన్నతాధికారులు బదిలీ చేయగా పాకాల మండలం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్‌ను ఇక్కడ ఇన్‌ఛార్జి మేనేజర్‌గా రెండు రోజులుపాటు చిత్తూరు జిల్లా సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ఆర్ఎం నియమించారు. రెగ్యులర్ మేనేజర్ కాకపోవడంతో డ్వాక్రా మహిళలకు రుణాలు అందించకపోవడంతో పాటు రైతులకు రుణాల రెన్యూవల్‌లో ఇబ్బందులు తప్పడం లేదు. ఇన్‌ఛార్జి మేనేజర్ కావడంతో సకాలంలో సేవలు అందడం లేదని బ్యాంకు ఖాతాదారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు బుధవారం బ్యాంకు ఎదుట నిరసన తెలిపారు. ఈసందర్భంగా మహిళలు మీడియాతో మాట్లాడుతూ మండలంలో ఉన్న ఒక బ్యాంక్ మాత్రమే అని మండలంలో ఈబ్యాంకు మీదే అందరూ ఆధారపడి ఉన్నారని తెలిపారు. మండలంలో 36 డ్వాక్రా గ్రూపులో ఉన్నాయని ఇందులో 25 గ్రూపులకు లోన్లు మంజూరు చేశారని మిగిలిన 11 గ్రూపులు నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకుకు రెగ్యులర్ మేనేజర్ వేసి తమకు డ్వాక్రా లోన్లు మంజూరు చేసి సకాలంలో తమకు సేవలు అందించాలని మహిళలు డిమాండ్ చేశారు.

బ్యాంకు ఎదుట నిరసన చేస్తున్న మహిళలు

మంత్రి సమక్షంలో వైసిపిలో చేరిన టిడిపి కార్యకర్తలు

ప్రజాశక్తి - రామకుప్పం: మండలానికి చెందిన పలువురు టిడిపి కార్యకర్తలు బుధవారం మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. 90 బందార్లపల్లి పంచాయతీ, గర్నిపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు సుధాకర్ రెడ్డి, సగెనేకుప్పంకు చెందిన జగదీష్, మొద్దుల వంకకు చెందిన కేశవులు జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుప్పం పర్యటనలో భాగంగా వైయస్సార్‌సిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ మంత్రి వైసీపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్సీ భరత్‌తో పాటు ఎంపీపీ సుబ్రహ్మణ్యం, మండలం కన్వీనర్ బాబురెడ్డి, కోకన్వీనర్ చంద్రారెడ్డి ,ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ లలిత మురుగేష్, మండల ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, మంజునాథ్ రెడ్డి, బోర్వెల్ చంగారెడ్డి పాల్గొన్నారు.

స్విమ్స్‌ను సందర్శించిన టిటిడి ఈవో

ప్రజాశక్తి - తిరుపతి సిటి

స్విమ్స్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ఎవి ధర్మారెడ్డి బుధవారం ఉదయం జేఈవో సదాభార్గవి, ఎఫ్ఎస్‌సిఎఒ బాలాజీ, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, స్విమ్స్ సంచాలకులు ఆర్‌వి కుమార్‌లతో కలిసి సందర్శించారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రూ.2.75 కోట్ల విలువ గల పింక్ బస్సును స్విమ్స్‌కు విరాళంగా అందించారు. ఈ పింక్ బస్సును పరిశీలించిన అనంతరం ఈవో మాట్లాడుతూ 40 ఏళ్లు పైబడిన మహిళలందరికీ అడ్వాన్స్ క్యాన్సర్ టెస్ట్‌లను ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. త్వరలోనే మరో బస్సు అందుబాటులోకి రానుందని తెలిపారు. స్విమ్స్ క్యాజువాల్టీ విభాగాన్ని సందర్శించి అధికారులకు, వైద్యులకు తగు సూచనలు ఇచ్చారు. త్వరలోనే లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అందుబాటులోకి తెస్తామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా స్విమ్స్‌లో కాటరాక్ట్ ఆపరేషన్లు చేసుకున్న పేషంట్లను ఈవో పరామర్శించారు.

స్విమ్స్‌లో మాస్టర్ హెల్త్ చెక్ ప్యాకేజీల విధానం

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) హాస్పిటల్‌లో పేషంట్ల సౌకర్యార్థం వివిధ రకాలైన మాస్టర్ హెల్త్ చెకప్ ప్యాకేజ్‌లను అందుబాటులోకి తెచ్చినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. స్విమ్స్ నందు కమ్యూనిటీ మెడిసిన్ విభాగపు వారి ఆధ్వర్యంలో స్విమ్స్ క్లినిక్ నందు ఓ.పి విభాగం ద్వారా ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నమోదు చేసుకొని, వివిధ రకములైన మాస్టర్ హెల్త్ చెకప్ ప్యాకేజ్ ల ద్వారా పేషంట్లు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి అన్నారు. త్వరలోనే కార్డియాక్ హెల్త్ చెకప్ ప్యాకేజీలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ప్రకటించారు. ముందుగా ఫోన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయదలచుకొన్న వారు 8333997968 ఫోన్ నెంబర్ను సంప్రదించాలని సూచించారు.

'తాగునీటి సమస్య పరిష్కరించండి'

ప్రజాశక్తి- బంగారుపాళ్యం

తాగునీటి సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని తగువారిపల్లి పంచాయతీ 8వ వార్డు సభ్యులు మొరపెట్టుకున్నారు. గత 15 రోజులుగా తాగునీరు సరఫరా చేసే మోటర్ మరమ్మతులకు గురైందని అప్పటి నుంచి తాగునీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లగా మహారాష్ట్ర, రాజస్తాన్ రాష్ట్రాల్లోని గ్రామాల వారు మూడు కిలోమీటర్లు వెళ్లి తాగునీరు తెచ్చుకుంటున్నారని మీరు అలాగే తెచ్చుకోవాలని ఉచిత సలహా ఇస్తున్నారని గ్రామంలోని మహిళలు కన్నీటిపర్యతమయ్యారు. వాటర్ ట్యాంకర్ల ద్వారా తమకు నీటిని సరఫరా చేయకుండానే సరఫరా చేసినట్లు వాట్సాప్ ఫొటోలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నారని చెబుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తమ గ్రామంలోని తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఉచిత పశువైద్య శిబిరం

ప్రజాశక్తి- రామకుప్పం: రామకుప్పం పంచాయతీ, అయ్యప్పగానిపల్లి గ్రామంలో బుదవారం రామకుప్పం పశువైద్య అధికారి డాక్టర్ రవిశంకర్ సిబ్బందితో కలిసి ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సదర్భంగా పాడి రైతులకు వర్షాకాలంలో పశువులను ఎలా రక్షించుకోవాలి, దోమలు, పిడుదులు నుండి వచ్చే జబ్బులు నుండి ఎలా కాపాడుకోవాలో వివరించారు. అలాగే దూడలను ఎలా పోసించాలనే విషయాలను తెలియజేశారు. అనంతరం పశువులకు దోమలు రాకుండా 268మందులు స్ప్రేచేసి నట్టల నివారణ మందులు అందించారు. మండల ఎంపిపి సుబ్రమణ్యం, డాక్టర్ రవిశంకర్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

ప్రజాశక్తి- యాదమరి: క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలను అందించాలని సిహెచ్ఓ లక్ష్మీనారాయణ సూచించారు. బుధవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాపిశెట్టి కండ్రిగ గ్రామంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సిహెచ్ఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా శిశు మరణాలను పూర్తిగా నిర్మూలించేందుకే గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. అర్హులకు వందశాతం వ్యాధినిరోధక టీకాలను సకాలంలో అందించాలని తెలిపారు. వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉందని వీటిపై గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమల వ్యాప్తిని అరికట్టాలని లేనిపక్షంలో ప్రాణాంతకమైన మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వంటి జ్వరాల భారిన ప్రజలు పడతారన్నారు. ఎంఎల్‌హెచ్ పి దుర్గా ప్రసన్న, ఏఎన్ఎం గజలక్ష్మి పాల్గొన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి ఎం.గజేంద్రబాబు తెలిపారు. 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈవారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, మ్యూజికల్ చైర్స్, వకత్వ డ్రాయింగ్ తదితర పోటీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఆఖరి రోజు 20వ తేదీ సోమవారం ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందిస్తామని తెలిపారు. ఈ పోటీలకు మండల ప్రజలు గ్రామస్తులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి- గంగవరం: జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు గంగవరం మండలంలో ఈనెల 19వ తేదీ నుంచి ఐదు రోజులపాటు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నట్లు ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి తెలియజేశారు. ఇందులో భాగంగా మొదట మేలుమాయ పంచాయతీ, కల్లుపల్లి, కలగటూరు, తాళ్లపల్లి పంచాయతీల సచివాలయాల్లో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించడమే కర్తవ్యంగా చేపడుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమాల్లో సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలన్నారు.

హెచ్‌ఎంలకు ఒక రోజు శిక్షణ

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం గంగాధర నెల్లూరు మండల విద్యాశాఖ అధికారులు ఆంజనేయులు శెట్టి, గుణశేఖర్ రెడ్డి నేతత్వంలో విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు డివిజనల్ లెవెల్ ప్రధానోపాధ్యాయుల కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి గంగాధర నెల్లూరు, ఎస్ఆర్ పురం, పెనుమూరు, పాలసముద్రం నాలుగు మండలాలకు సంబంధించిన మండల విద్యాశాఖ అధికారులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 35 మంది ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులైన అరుణాచల్ రెడ్డి, రంగనాథరెడ్డి, రాజేంద్రప్రసాద్, నాలుగు మండలాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీఆర్సీ కాంప్లెక్స్ శిక్షణా కార్యక్రమం ఉద్దేశాన్ని నిర్వహణను వివరించారు. సీఎంఓ ఉదయలక్ష్మి , ఏఎంఓ పల్లవి పర్యవేక్షులుగా వ్యవహరించారు.

హాథీరాంజీ మఠం ఆస్తి స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

హాథీరాంజీ మఠానికి సంబంధించిన స్థిరాస్తిని లీజు ద్వారా పొంది లీజు నగదు మఠంకు చెల్లించకుండా అక్రమంగా 2005 నుండి అనుభవిస్తున్న స్థిరాస్తిని బుధవారం హాథీరాంజీ మఠం ఫిట్ పర్సన్, డిప్యూటీ కలెక్టర్ కె. రమేష్ నాయుడు పోలీసులు, రెవెన్యూ, ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ అధికారులతో కలిసి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో రమేష్ నాయుడు మాట్లాడుతూ తిరుపతి నగర పరిధిలోని రాములవారి గుడి ఉత్తరమాడ వీధిలో హాథీరాంజీ మఠంకు సంబంధించిన 7-1-10 డోర్ నెంబర్ గల ఇంటిలో గతంలో మఠంలో పరిపాలన అధికారిగా పనిచేసిన విపి మిశ్రా తన మేనకోడలు మనీషాపై లీజు ప్రక్రియ ద్వారా నివాస ఇంటిని పొందారన్నారు. అప్పటి నుండి లీజునగదు చెల్లించకపోవడంతో ఈ ఏడాది జూన్, సెప్టెంబర్ లో నోటీసులు ఇచ్చామని, రిజిస్టర్డ్ పోస్ట్ పంపిన తీసుకోవడానికి నిరాకరించారన్నారు. ప్రస్తుతం వీపీ మిశ్రా ఈ ఇంటిని వదిలి స్వస్థలమైన మధ్యప్రదేశ్ కు వెళ్లారని, వాళ్లు తిరిగి వచ్చి మఠంకు సంబంధించిన బకాయిలను చెల్లిస్తే వారి సామాన్లను వారికి అప్పగిస్తామన్నారు. హాథీరాంజీ మఠంకు సంబంధించిన అంగళ్ళు ఎవరైతే లీజు ద్వారా పొందారో వారు సకాలంలో మఠంకు చెల్లించవలసిన అద్దె బకాయిలు చెల్లించాలని, లేకపోతే ఇదేవిధంగా వారి షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ స్వాధీన కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసుల రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ రెడ్డి, ప్రత్యేక తాహశీల్దార్ రమేష్, సర్వేయర్ రమేష్, మఠం పర్యవేక్షణఅధికారి సీతారామయ్య, వీఆర్వోలు ఆశ, మునికుమారి, మఠం సిబ్బంది పాల్గొన్నారు

క్రైం న్యూస్

మట్కా కేసులో ముగ్గురికి జైలు శిక్ష

ప్రజాశక్తి- నగరి: మట్కా కేసులో ముగ్గురికి సోమవారం నగరి కోర్టు మెజిస్ట్రేట్ నెల్సన్ జైలు శిక్ష, జరిమానా విధించినట్లు సీఐ సురేష్ తెలిపారు. ఇటీవల మున్సిపల్ పరిధి మట్కా జూదం ఆడుతుండగా ఆకస్మిక రైడ్ చేయగా ముగ్గురిని అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుంచి రూ.2 లక్షల నగదును స్వాధీనం చేసుకొని ఏపీ గేంబ్లింగ్ యాక్ట్ అండర్ సెక్షన్ 9(1) మేరకు కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచడం జరిగింది. ఆ కేసును విచారించిన జడ్జి సోమవారం నిందితులు టి.బాలాజీ, పి.సుబ్రమణ్యం, కె.పురుషోత్తంలకు 20రోజుల జైలు శిక్ష, రూ.300ల చొప్పున జరిమానా విధించారు. కోర్టు కానిస్టేబుల్ నవీన్‌కుమార్ వారిని సత్యవేడు సబ్‌జైలుకు తరలించారు.

వైసిపి కార్యకర్తల మృతికి సంతాపం...!

ప్రజాశక్తి -రామకుప్పం: మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయతీలో బుధవారం ఇద్దరు సీనియర్ వైసిపి కార్యకర్తలు మతి చెందగా పలువురు తమ సంతాపం వ్యక్తం చేశారు. బగళనతం గ్రామానికి చెందిన కంచాల రామిరెడ్డి, కోడిగుండ్లపల్లి గ్రామానికి చెందిన నారాయణరెడ్డి ఇద్దరూ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మతిచెందడంతో ఎమ్మెల్సీ భరత్ వారి కుటుంబాలకి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఎంపీపీ సుబ్రహ్మణ్యం, మండల కన్వీనర్ బాబు రెడ్డి, కోకన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్ రాజగోపాల్, కుందనందారెడ్డి, మండల ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మంజునాథ్ రెడ్డిలు మతదేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మతుల కుటుంబాలకు పది వేల రూపాయలు చొప్పున ఆర్థికసాయం అందజేశారు.

మద్యం తాగి వాహనాలు నడపకండి..

ఎస్సై వెంకట నరసింహులు

తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ వెంకట నరసింహులు

ప్రజాశక్తి-సోమల: వాహన చోదకులు మద్యం తాగి వాహనాలను నడపరాదని ఎస్ఐ వెంకట నరసింహులు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన సోమల బస్టాండ్ కూడలిలో పలు వాహనాలను తనిఖీ చేసి వాహన చోదకులు ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారా అని డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ ద్వారా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పలు వాహనాల డ్రైవర్లను డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ ద్వారా తనిఖీ చేయడం జరిగిందని ఇద్దరు మద్యం తాగి వాహనం నడుపుతుండడంతో వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

టపాకాయల దుకాణాల ఏర్పాటుకు స్థలపరిశీలన

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని నీవానది సమీపంలో టపాకాయల దుకాణాల ప్రాంగాణాన్ని తహశీల్దార్ ఇన్బనాధన్, ఎస్ఐ రామాంజనేయులు బుధవారంస్థలాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా మండలంలో టపాకాయల దుకాణదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. టపాసులు నిర్వహణ విక్రయప్రాంతాలలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తచర్యలు తీసుకోవాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, CHITTOOR.
G.W.O.P. No. 382 of 2023

Between:
1.Shaik Isaq Ahamad minor rep., by the 2nd Petitioner
2.Shaik Afroz Begum .. Petitioners
And:
NIL .. Respondents

GENERAL NOTICE

Please take notice that the minor 1st Petitioner **Shaik Isaq Ahamad**, S/o late S.Indaj Basha, aged about 12 years, Muslim, student, residing atD.No.28-487/2B, Guruswamy Naidu Colony, Ganganapalli, Chittoor Town & District-517001, rep., by the 2nd Petitioner who is mother of Shaik Isaq Ahamad. The Petitioners have filed the petition seeking for permission to appoint the 2nd Petitioner as the guardian for the minor 1st Petitioner Shaik Isaq Ahamad of the person and to maintain the movables mentioned in the schedule hereunder for the welfare and education of the minor 1st Petitioner i.e., for withdrawal of the minor's 1/3rd share out of the E.P.F. amount of **Rs.1,03,110/-** together with interest of the deceased S.Indaj Basha, on behalf of the minor 1st Petitioner. If any person has objection to appoint the 2nd Petitioner as guardian for the minor 1st Petitioner, they may appear and raise their objections before the Hon'ble Court on **5.12.2023 at 10.30 a.m.**

SCHEDULE

There is outstanding amount of **Rs.1,03,110/-** together with interest to the credit of the deceased S.Indaj Basha's E.P.F. Account **No.GBHBL00101790000009216** (Universal Account No.**1003 2377 4051**) in the office of the Regional P.F. Commissioner-II, Sub. Regional Office, Employees' Provident Fund Organization, Bhavishya Nidhi Bhavan, Behind Income Tax Office, Navanagar, HUBLI-580025, in this 1/3rd share of the minor.

Sd/-MOHAMMAD MUSTAFA
Advocate,Chittoor, Cell: 9885845706

SRI PADMAVATI MAHILA VISVAVIDYALAYAM, TIRUPATI.
(Women's University)

Roc. No. 14/SPMVV/E.S/A3/2023-24 Date. 08.11.2023

e- Procurement Short Tender Notice

Short Tenders are invited for one civil work in Sri Padmavati Mahila Visvavidyalayam Tirupati.

Bid document down loading start date	**:09-11-2023 at 3.00 PM**
Bid document down loading end date	**:16-11-2023 at 3.30 PM**
Last date & time for receipt of bids	**:16-11-2023 up to 4.00 PM**
Price bid (Financial bid) opening date	**:16-11-2023 at 4.30 PM**

Further details can be seen at Ap E-procurement plotform in and University website www.spmvv.ac.in.

REGISTRAR